మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 8 జనవరి 2024 పేజీలు 8

# పాలమూరు చౌకిదార్‌కు న్యాయం జరిగేనా..?

- లోక్‌సభ ఎన్నికల్లో టికెట్ ఖాయమేనా..?
- త్యాగమూర్తి శాంతికుమార్ వైపు కమలం మొగ్గు
- మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తృత సేవలు అందిస్తున్న నేత



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** భారతదేశానికి ప్రధాని నరేంద్రమోడి ఏవిధంగా చౌకిదార్‌గా పనిచేస్తున్నారో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు బిజెపి రాష్ట్ర నేత బండారి శాంతికుమార్ కూడా అదేవిధంగా చౌకిదార్‌గా ప్రజలకు సేవలు చేస్తున్నారు. భారతీయ జనతాపార్టీ సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటిస్తూ ఈ జిల్లాలో ఏ కార్యక్రమం జరిగిన నేనున్నాను అంటు కార్యకర్తలకు, ప్రజలకు భరోసా కల్పిస్తూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఆయనకు ఈసారైన బిజెపి పార్టీ ఎంపి స్థానానికి పోటీచేసేందుకు అవకాశం ఇస్తుందో లేదో అని పార్టీవర్గాలు చర్చించుకుంటున్నాయి. మానవీయకోణంలో పార్టీలకు అతీతంగా సేవలందించే బిజెపి రాష్ట్ర కోషాధికారి శాంతికుమార్ ఈసారి ఖచ్చితంగా తనకే భాజాపా మహబూబ్‌నగర్ యంపి టికెట్ వస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నారు. ఈ పార్టీ తరపున పోటీచేసేందుకు జాతీయ నాయకులైన మాజీ మంత్రి డికె అరుణ, మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డిలు ఉత్సాహం చూపిస్తున్నారు. బిసిలకు రాష్ట్రంలో ప్రాధాన్యత ఇస్తున్న బిజెపి పార్టీ లోక్‌సభ ఎన్నికల విషయంలో కూడా టికెట్ల కెటాయింపులో బిసిలకు న్యాయం చేస్తుందని పలువురు అంటున్నారు. ఇదిలా ఉండగా గతంలో పార్లమెంటు ఎన్నికలు జరిగిన సమయంలో రెండు దఫాలుగా టికెటు వచ్చినట్టే వచ్చి చేజారిపోయిన ఎలాంటి నిరాశకు గురికాంకుండా శాంతికుమార్ పార్టీ అధిష్ఠానం ఆదేశాలను పాటిస్తూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. గతంలో మాజీ మంత్రి డా॥ నాగం జనార్ధన్ రెడ్డి, మరో మాజీ మంత్రి డికె అరుణ బిజెపిలో చేరిన సందర్భాల్లో అప్పటి పరిస్థితులను బట్టి వారికి ఎంపి టికెట్ కేటాయించారు. అయితే ఆర్థికంగా, వ్యక్తిగతంగా, రాజకీయంగా ఎంతో నష్టపోయిన మొక్కవోని ధైర్యంతో ప్రధాని నరేంద్రమోడి ఆదర్శంగా శాంతికుమార్ పాలమూరు జిల్లాలో కార్యకర్తలకు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు తనవంతు సహకారం అందిస్తుండడం గొప్ప విషయం. అదే తరునంలో తనకు రాజకీయంగా కూడా పదవులు వచ్చినట్టే వచ్చి చేజారిపోయిన చింతించకుండా పార్టీ సిద్ధాంతాలే ఊపిరిగా, పాలమూరు ప్రజలకు చౌకిదారుగా ఇప్పటికి కొనసాగుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర పార్టీ కోశాధికారిగా పనిచేస్తున్న శాంతికుమార్‌కు ఈ జిల్లా నుండే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక మంది పార్టీ ప్రముఖ నాయకులతో సత్సంబంధాలు కలిగి ఉన్నారు. అమిత్ షా, జెపి నడ్డా, బండి సంజయ్, కిషన్ రెడ్డి, జితేందర్ రెడ్డి వంటి నాయకులతో శాంతికుమార్‌కు సానిహిత్యం ఉంది. పాలమూరు బరిలో జరగ బోయే లోక్‌సభ ఎన్నికల్లో అనేక మంది పోటీ పడేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో శాంతి కుమార్ ముందు వరుసలో ఉన్నారు. బిసికి కనుక టికెట్ ఇస్తే తాను ఖచ్చితంగా పోటీలో ఉంటానని ఆయన ఘంటా పదంగా చెబుతున్నారు. ఇలా ఉండగా ఇటీవల జరిగిన



అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డికె అరుణ కూడా తనకే మరోసారి ఎంపిగా పోటీగా చేసేందుకు అవకాశం ఇస్తారని తన అనుచరులకు సంకేతాలు ఇచ్చారు. ఈ మేరకు మహబూబ్‌నగర్‌లో ఆమె నూతన సంవత్సర సంక్రాంతి వేడుక శుభాకాంక్షల ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. డికె అరుణ సొంత నియోజకవర్గం గద్వాలలో ఆమె అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం, తాను బలపరిచిన అభ్యర్థికి సైతం డిపాజిట్ కూడా దక్కకపోవడం, డికె అరుణ ప్రభావంతో మరో రెండు, మూడు నియోజకవర్గాల్లో బిజెపికి నష్టం జరగడం వంటి అంశాలు పార్టీ రాష్ట్ర నాయకత్వం సీనియస్‌గా చర్చిస్తున్నట్లు తెలుస్తుంది. మాజీ ఎంపి జితేందర్ రెడ్డి పార్టీ ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుండి తన కుమారుడు ఎపి మిథున్ రెడ్డిని పోటీ చేయించి భాజాపా పరువు కాపాడినట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈసారి కూడా జితేందర్ రెడ్డి ఎంపిగా పోటీ చేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఒకవేళ బిసికి మహబూబ్‌నగర్ స్థానం కెటాయిస్తే జితేందర్ రెడ్డి అందుకు తన పూర్తిస్థాయి మద్దతు ఇస్తారని కూడా అంటున్నారు. పార్టీలో కష్టపడి పనిచేస్తున్న శాంతికుమార్ వంటి సీనియర్ నాయకులకు ఎంపిగా పోటీచేసే అన్ని అర్హతలు ఉన్నాయంటు జితేందర్ రెడ్డి స్వయంగా చెప్పడంతో శాంతికుమార్‌కు టికెట్ వచ్చే ఛాన్స్ ఉందని జిల్లా పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. మొత్తంపైన పార్టీకోసం అనేక రకాలుగా నష్టపోయిన ఆయనకు ఈసారైన న్యాయం చేసే దిశగా బిజెపి మొగ్గు చూపిస్తున్నట్లు తెలుస్తుంది.

# భక్తి శ్రద్ధలతో రాముల వారి అక్షింతలు సమర్పించిన

## ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణంలో ని విద్యానగర్ (9వ వార్డు ) లో ఉన్న పంచముఖి ఆంజనేయ స్వామి కి ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అయోద్య రాముల వారి అక్షింతలు సమర్పించా రు. ఈనెల 22 న అయోద్యలో రాముల వారి విగ్రహాల ప్రతిష్ట చేయనున్నారు. విగ్రహ ప్రతిష్ట కు ముందుగా దేశవ్యాప్తంగా రాములవారి అక్షింతలను పంపిణీ చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. సందర్భాన్ని పురష్కరించుకుని పట్టణంలోని విద్యానగర్ కాలనీలో గల పంచముఖి ఆంజనేయస్వామి ఆలయం వరకు ఎమ్మెల్యే రాముల వారి అక్షింతలను తలపై మోస్తూ ఊరేగింపుగా వెళ్లి సమర్పించారు. అనంతరం ఆలయంలోని పంచ ముఖి ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆ కాలనీవాసులు కాలనీలో నెలకొన్న సమస్యల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. అందుకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందించి ఒక్కొక్క సమస్యను పరిష్కరించుకుందామని ఆకాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే పూల మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జయసుధ మధుగౌడు , రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, చీర్ల ఆంజనేయులు, రాములు, చంద్రమౌళి, నాగవరం మదుగౌడు, కాలనీవాసులు ఈశ్వర చారి, శశి తదితరులు పాల్గొన్నారు.





# ఆలను పరామర్శించిన

## మాజీ మంత్రి టి. హరీష్ రావు



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డిని ఆదివారం టిఆర్‌యస్ అగ్రనేత మాజీ మంత్రి టి. హరీష్ రావు పరామర్శించారు. గత రెండురోజుల క్రితం ఆల సోదరుడు ఆల శశివర్ధన్ రెడ్డి గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు ఆదివారం భూత్‌పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలోని ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ఎమ్మెల్యేను ఓదార్చారు. హరీష్‌రావు వెంట దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, టిఆర్‌యస్ నాయకుడు ఎర్రోళ్ళ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. అదేవిధంగా ఎమ్మెల్సీలు కె. దామోదర్ రెడి, చల్లా వెంకట్‌రామ్‌రెడ్డి కూడా ఆలను పరమర్శించారు.



సూర్య
www.suryaa.com
సోమవారం
8 జనవరి 2024

## ఎమ్మెల్యే కసి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**వెల్దండ మేజర్ న్యూస్:** ప్రజా పాలనలో దిగ్విజయంగా కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ 30వ రోజు సందర్భంగా ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్యత్ రెడ్డి.మాజీ ఎంపిపి రాజశేఖర్. ఆధ్వర్యంలో పోతెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పూలగుచ్చం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాల అమలులో నిరుపేద ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుర్తించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్. ఈదన్న గౌడ్ .బుచ్చయ్య గౌడ్,సత్యనారాయణ,భీమయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటికి పంపిణి..



**వెల్దండ మేజర్ న్యూస్ :** అయోధ్య రాముడిని తాకిన అక్షింతలతలు ఆదివారం మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఇంటింటికి అక్షింతలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరసింహ. రాజశేఖర్. రామచంద్రయ్య. జంగయ్య గౌడ్. నరసింహ. బాలయ్య. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ సొంత నిధులతో వీధీ దీపాల ఏర్పాటు

**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చేగుంట గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం పై గ్రామ సర్పంచ్ అధికారులకు , కాంట్రాక్టర్లకు పలు మార్లు చెప్పిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామ సర్పంచ్ వై.శివప్ప ఆదివారం ఉదయం గ్రామ పురవీధుల్లో





పలు చోట్ల ఎల్ ఈడి లైట్లను తన సొంత డబ్బులతో ఎల్ఈడీ లైట్లను మరమ్మతులు చేసి ,నూతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. ఆనంతరం వీది దీపాల ఏర్పాట్లపై గ్రామస్తులు హర్షం వ్యక్తంచేశారు.

## అభ్యుదయ మార్గంలో ఆచరణాత్మక కవి వల్లభాపురం జనార్ధన

**పాలమూరు మేజర్ న్యూస్ :** అభ్యుదయ మార్గంలో ఆచరణాత్మక కవిగా సుప్రసిద్ధులు,సాహితీ భీష్మ లు వల్లభాపురం జనార్ధన అని ప్రముఖ విశ్లేషకులు, తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఆదివారం తెలంగాణ సాహితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వల్లభాపురం జనార్ధన నాలుగు పుస్తకాల పరిచయ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అభ్యుదయ కవిత్వంలో ప్రముఖంగా గుర్తొచ్చే పేరు వల్లభాపురం జనార్ధన అని ప్రశంసించారు. సుదీర్ఘ కవితా ప్రయాణంలో వారి అనుభవాలను అక్షరబద్ధం చేసి ఆత్మకథను వెలువరించాలని ఆయన ఆకాంక్షించారు. ఎనిమిది పదుల వయసులోనూ సుసంపన్న సాహితీ సేద్యం చేస్తున్న వల్లభాపురం జనార్ధన నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాహితి జిల్లా గౌరవాధ్యక్షులు సురభి జగపతిరావు, ఉపాధ్యక్షులు వైద్యం భాస్కర్ ల అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అంతకుముందు

'విజయ క్రాంతి' సంగీత రూపకం,

'పహారా కాస్తున్న రాత్రి " కవితా సంపుటి,

'యుగ పతాక' మహాకవి శ్రీశ్రీ దీర్ఘ కవిత,

విష కౌగిలి 123 నానీలు పుస్తకాలను అతిథులు ఆవిష్కరించారు. పహారాగాస్తున రాత్రి కవితల ను పరిచయాన్ని యువ కవి బోల యాదయ్య చేయగా, యుగ పతాక పుస్తక పరిచయాన్ని ప్రముఖ కవి, అధ్యాపకులు పరిమల్, విజయ క్రాంతి సంగీత రూపక పుస్తక పరిచయాన్ని ప్రసిద్ధ కవి వనపట్ల సుబ్బయ్య, విష కౌగిలి 123 నానీలను డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు సుభాషిని సమగ్రంగా సమీక్షించారు. తెలంగాణ సాహితి ఉపాధ్యక్షులు వైద్యం భాస్కర్ రచనలో వెలువడిన పాటల సీడీని అతిథులు ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రముఖ కవులు, కవితలు డాక్టర్ పొద్దుటూరు ఎల్లారెడ్డి, తెలంగాణ సాహితి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ కవి ఖాజా మైనద్దీన్, అధ్యక్షులు బాదేపల్లి వెంకటయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి ఆర్. ప్రమోద్ కుమార్, సభ్యులు కాళిదాసు, కే.ఏ.ఎల్ సత్యవతి, ఉమ్మడి జిల్లాల నుండి కవులు,కళాకారులు, రచయితలు, సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.





## తెలకపల్లి ఎస్సై వశ్రాం నాయక్ సస్పెండ్

### పేకాటరాయుళ్లతో లంచం డీల్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్:** తెలకపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సైగా పనిచేస్తున్న వస్రామ్ నాయక్ ,కానిస్టేబుల్ ఆంజనేయులును నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం రాత్రి సస్పెండ్ చేశారు. గత నెల 26న తెలకపల్లి లింగాల మండలాల సరిహద్దుల్లో పేకాట ఆడుతున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. వారికి సంబంధించిన వాహనాలను కేసులో చూయించనట్లు తెలిసింది. దీంతో పాటు వారి నుండి లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసినట్లు కొంత మొత్తం పోలీసులకు సంబంధించిన ఫోన్ కు ముట్టినట్టు కూడా ఆరోపణలు వచ్చాయి .ఈ విషయం కొందరు నాగర్కర్నూల్ ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ జరిపి శనివారం రాత్రి ఎస్సై తో పాటు కానిస్టేబుల్ను కూడా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారుఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్. ఇది ఇలా ఉండగా ప్రస్తుతం లంచం కేసులో సస్పెండ్ అయిన ఎస్ఐ వవస్రాం నాయక్ పై గతంలో కూడా ఆరోపణలు ఉన్నాయి. కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలంలో పనిచేసినప్పుడు టిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా ఇతర పార్టీల వారిని వేధించడం, ప్రస్తుత మంత్రి గతంలో మాజీ మంత్రిగా ఉన్న జూపల్లి కృష్ణారావు పై కూడా కేసు పెట్టినట్టు తెలిసింది. ఎస్సై వస్రం నాయక్ కు వ్యతిరేకంగా భారీ ఎత్తున మండల ప్రజలు స్టేషన్ ముట్టడించారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి కోర్టులలో కేసులు కూడా వేశారు. హ్యూమన్ రైట్స్ క, హైకోర్టులలో కూడా అతనిపై కేసులు వేసినట్లు తెలిసింది. నాగర్ కర్నూల్ విఆర్ లో కొంత కాలం ఉన్న ఆయనను మాజీ ఎమ్మెల్యే అండదండలతో తెలకపల్లి పోలీస్ స్టేషన్కు తెచ్చుకున్నాడు ఇక్కడ కూడా విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపిస్తూ కేవలం రాజకీయ నేత సేవలో తరించిపోయాడు అన్న ఆరోపణలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన చాలామందిని అకారణంగా అతను వేదించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. మండలంలోని ఒక గ్రామంలో ఇద్దరు మైనర్ బాలికలు కనిపించకుండా పోయిన కేసులో నెలలు గడిచినా వారిని వెతికి పట్టుకోవడంలో విఫలమయ్యారు. ఇది కూడా పోలీసులపై తీవ్ర విమర్శలకు దారి తీసింది.

## సిటీ స్కాన్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే కసి రెడ్డి

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మహిత ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటుచేసిన సిటీ స్కాన్, డిజిటల్ ఎక్సరే, ల్యాబ్ సెంటర్ ను ఆదివారం ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు ఉపయోగపడే విధంగా వైద్య సేవలు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వైద్యులు ఎమ్మెల్యేతో పాటు నాయకులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, వైద్యులు శివరాం, యశోద భాయి, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కౌన్సిలర్లు గోరటి శ్రీనివాసులు, ఎజాస్, బాలు నాయక్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, షాన్ వాజ్ ఖాన్, భాస్కర్ రెడ్డి, హనుమా నాయక్, సతీష్, సైదులు యాదవ్, శేఖర్, వెంకటేష్, దున్న సురేష్ తదితరులు ఉన్నారు.





## వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

**వంగూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మాచినేనిపల్లి గ్రామంలో శనివారం రాత్రి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజా వాటర్ ఫిల్టర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందనీ అన్నారు. గత ప్రభుత్వం నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని ఇవ్వలేకపోయిందని అన్నారు. కనీసం అర్హులకు రేషన్ కార్డులు పింఛన్లు ఇవ్వలేదని విమర్శించారు. ఇప్పటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే కనిపిస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇచ్చిన రేషన్ కార్డు పింఛన్లను బిఆర్ఎస్ ప్రభుత్వం తొలగించిందన్నారు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను త్వరలోనే అమలు పరుస్తుందన్నారు. అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు రేషన్ కార్డులు పింఛన్లు ఇస్తామన్నారు. సొంతంగా వాటర్ ఫిల్టర్ ప్లాంటును మరమ్మతు చేయించిన హరీష్ రెడ్డిని ఈ సందర్భంగా అభినందించారు. కార్యక్రమంలో జడ్పిటిసి కేవీఎన్ రెడ్డి గ్రామ ఉపసర్పంచి గోపాల్ రెడ్డి ఎంపీటీసీ రమేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండిత్ రావు పాండురంగారెడ్డి అల్వాల్ రెడ్డి ప్రకాష్ రావు రంగారావు శంకర్ యాదవ్ తిరుమలయ్య క్యామ మల్లయ్య ముత్యాల లక్ష్మారెడ్డి గువ్వశివశంకర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రొఫెసర్ కోదండరాం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 7 : ఆమనగల్లు పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది ఆమనగల్లు కోర్టు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు యాదిలాల్ ముద్రించిన 2024 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీలను తెలంగాణ రాష్ట్ర జేఏసీ కన్వీనర్, జన సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం హైదరాబాదులో ఆదివారం ఆవిష్కరించారు. న్యాయవాది యాదిలాల్ ముద్రించిన డైరీ క్యాలెండర్లను చూసిన ప్రొఫెసర్ కోదండరాం ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పిఆర్‌టియు నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బి. శేఖర్ రెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 07): టీఎస్ పి ఆర్ టి యు 2024 నూతన సంవత్సరం క్యాలెండర్ ను బి ఎన్ రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆదివారం అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులకు విద్యను అందించి ఉపాధ్యాయులే భావి భారత నిర్మాతలుగా తోడ్పడుతున్నారని అన్నారు. ఉపాధ్యాయుల వృాఎత్తి నేటి రోజుల్లో అనేక సవాళ్లతో కూడుకున్నదని ఆయన వాక్యానించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి జిల్లా చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య. పి ఆర్ టి యు టీఎస్ అసోసియేషన్ అధ్యక్షులు అండెం ప్రతాప్ రెడ్డి. మండల అధ్యక్షులు మద్రపల్లి మహేష్ యాదవ్. గౌరవాధ్యక్షులు కలకొండ భోజయ్య. ప్రధాన కార్యదర్శి చాట్ల యాదగిరి. జిల్లా బాధ్యులు సిహెచ్ సురేష్. పందిరి వెంకటరెడ్డి. యుగంధర్ .పెర్కేటి రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వమంటే కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 07); మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి నివాసం తక్కు గూడ లో పలువురు కాంగ్రెస్ నాయకులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి గత నెల 28 నుండి నిన్నటి వరకు సాగిన ప్రజాపాలన కార్యక్రమం ఎలా జరిగిందని నాయకులను అడిగి ప్రజల నుండి ప్రయాస స్పందన ఎలా ఉంది అని అడిగారు. నాయకులు మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్లలో త్వరలో ప్రభుత్వ అధికారులు దరఖాస్తులు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులను ఎంపిక కోసం విచారణ చేస్తారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ ఆరు గ్యారెంటీలు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అసలైన లబ్ధిదారులకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అండగా నిలవాలని కే. లక్ష్మారెడ్డి కోరారు. జడ్పీటిసి ఏనుగు జంగారెడ్డి, నవారు మల్లారెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని కనభరచాలి : ఎంపీటీసీ సురసాని రాజశేఖర్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 07): క్రీ డల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని కనభరచాలని ఎంపీటీసీ సురసాని రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కందుకూరు మండల కేంద్రంలో నవతరం యూత్ అసోసియేష్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ 4 వ సీజన్ క్రీడలు ప్రారంభ మయ్యాయి. ఆదివారం యూత్ అధ్యక్షుడు ఉడుతల శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన కార్యక్రమానికి ఎంపీటీసీ పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ...

## నవతరం యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ లీగ్ 4 సీజన్ ప్రారంభం

క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని కలిగిస్తాయని, ప్రతిభ ఉన్న క్రీడాకారులు వెలుగులోకి తీసుకరావడానికి ఎంతో దోహదం చేస్తాయని ఈసందర్భంగా తెలిపారు.కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు తాళ్ళ కార్తిక్,ఎండి అజిజ్, సౌడపు వెంకటేష్ గౌడ్, డి.రఘుబాబు, టి.వినోద్ చారీ,కె. ప్రశాంత్ చారీ,మహేందర్‌రెడ్డి, సభ్యులు సాయికుమార్, వంశీ, అఖిల్, మల్లేష్, ప్రశాంత్,పృథ్వి, మహేందర్, చోటు, శేఖర్, దిలీప్, నవీన్, వినయ్, నరేందర్, సూరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్‌లో ఘనంగా అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో ఆదివారం అయోధ్య రామమందిర అక్షింతల ఊరేగింపు కార్యక్రమాన్ని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ద్వారా అందిన స్వామివారి అక్షింతలకు స్థానిక ఆలయంలో గ్రామ పురోహితులు పప్పు వెంకటరమణ శర్మ, గుండాల బాల సుబ్రహ్మణ్య శర్మల మంత్రోచ్ఛరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఉదయం 7గంటలకు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వద్ద నుండి పాటిగడ్డ దేవాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, మాజీ జడ్పిటిసి పగడాల రవితేజ, వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, గాదెమోని మల్లేష్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు సూధిని శ్రీనివాసరెడ్డి, మాదాసు వెంకటయ్య, కాసుల ఓంకారం, కండె వెంకటేష్, అలంపల్లి రమేష్, అశోక్, కొప్పుల వెంకటయ్య, శ్రీనివాస్‌గౌడ్, వేణురెడ్డి, బొడ్డు యాదయ్య, హరీష్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సస్పెండ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి07):పహాడీ షరీఫ్ పోలీస్ ఇన్స్పెక్టర్ సతీష్ సస్పెండ్ అయ్యారు. రాచకొండ కమిష నరేట్ పరిధి పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ కె.సతీష్ ను సస్పెండ్ చేస్తూ రాచకొండ కమిషనర్ ఉత్త ర్వులు జారీ చేశారు. మహేశ్వరం మండలం తుక్కు గూడలోని భూ వివాదంలో జోక్యం చేసుకున్నందుకు ఇన్స్పెక్టర్ సతీష్ ను సస్పెండ్ చేస్తున్నట్లు అధి కారులు తెలిపారు. గతంలో కూడా పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ లు పలు కారణాలవల్ల బదిలీ అయ్యారు. ఇప్పుడు ఇన్స్పెక్టర్ కే.సతీష్ సస్పెండ్ కావడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## సీఎం రేవంత్‌ను కలిసిన డిసిసి అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు డిసిసి అధికార ప్రతినిధి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆదివారం హైద్రాబాద్ జూబ్లిహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో రేవంత్‌రెడ్డిని కలిసి శాలువాలతో సత్కరించినట్లు వివరించారు. ఈ మేరకు శ్రీనివాస్‌రెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ముఖ్యమంత్రిని సత్కరించిన అనంతరం కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక చొరవచూపాలని కొరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను సీఎం దృష్టికి తీసుకుపోయినట్లు ఆయన వివరించారు.

## ఉచిత వైద్య శిభిరానికి విశేష స్పందన...



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 07) ః వీ ఆర్ ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆద్వర్యంలో మణికొండ మున్సిపల్‌లోని పైప్‌లైన్ పెట్రోల్ పంప్ ఎదురుగా గల గవర్నమెంట్ ప్రైమరి స్కూల్‌లో అన్ని రకాల డాక్టర్ల సేవలలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నోయల్ పార్మా వారి మందులు అందె లక్ష్మణ్‌రావు, నరేష్ ఆర్థిక సాయంతో ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది. అనంతరం 1200 స్థానికులు పాల్గొన్నారని, వారికి ఉచిత మెడిసెన్‌తో పాటు న్యూట్రిషన్ కిచిడి ప్యాకెట్ పోందినారని ట్రస్టు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాల్గుణ కుమార్, డాక్టర్లు రావుస్, శ్రీకాంత్, ఆడేం మనోహర్, మహమ్మద్ అహమ్మద్ హస్సేన్, ప్రభావతి తో పాటు చారిటబుల్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి ఎమ్మెల్యే రాక



**వడ్డేపల్లి మేజర్ న్యూస్ :** వడ్డేపల్లి మండల పరిధిలోని కొంకల గ్రామానికి చెందిన తెలుగు బడే సాబ్ గృహప్రవేశానికి ఆదివారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు వడ్డేపల్లి మాజీ జడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చంద్ర గౌడ్ మాత్స్ శాలు అధ్యక్షులు గోపాల్ రఘు రెడ్డి రంగన్న బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుట్టు చీర మహోత్సవంలో పాల్గొన్న మండల నాయకులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన వై రాములు మంజుల దంపతుల కూతురు పుట్టు చీర మహోత్సవంలో పాల్గొని, చిన్నారిని ఆశీర్వదించిన షేక్ అబ్దుల్ జంగిర్ , ఎంపిటిసి కిష్టన్న ,డాక్టర్ రఘురాం ,తహేర్, నరసింహ, ఉపేంద్ర, కూర్వా తిమ్మన్న, వేంకటన్నా, బాలకిష్టన, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష గడువు పొడిగింపు

**లింగాల మేజర్ న్యూస్ :** సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, సాధారణ గురుకులాల్లో 2024-25 సంవత్సరానికి 5వతరగతిలో ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరయ్యేందుకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 20 వరకు పొడిగించారని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షకు 2023-24 విద్యా సంవత్సరంలో నాల్గో తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యిందని జనవరి 20 తేదీ తుది గడువు అన్నారు. అర్హులైన వారు నిర్దేశిత వెబ్సైట్ www.tswreis.ac.in లేదా tgoet.cgg.gov.in లేదా https://tgtwgurukulam.telan-gana.gov.in లేదా mjptbcweis 14లో రు.100 లు పరీక్ష ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 11వ తేదీ ఆదివారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు పరీక్ష నిర్వహించి అందులో కనబరిచిన ప్రతిభ రిజర్వేషన్లను పరిగణలోకి తీసుకొని ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## ఎమ్మెల్యే కసి రెడ్డినీ కలిసిన కాంగ్రెస్ నాయకులు..

**వెల్దండ మేజర్ న్యూస్ :** ప్రజా పాలనలో దిగ్విజయంగా కొనసాగుతున్న రాష్ట్ర ప్రభుత్వ 30వ రోజు సందర్భంగా ఆదివారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మర్యాద పూర్వకంగా కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి.మాజీ ఎంపిపి రాజశేఖర్. ఆధ్వర్యంలో పోతెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే స్వగృహంలో కలిసి పూలగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డితో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 6 గ్యారంటీ పథకాల అమలులో నిరుపేద ప్రజలతో పాటు కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలను గుర్తించి ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్ట వెంకటయ్య గౌడ్. ఈదన్న గౌడ్ .బుచ్చయ్య గౌడ్, సత్యనారాయణ, భీమయ్య,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ్ కుమార్, సంపత్ కుమార్, గార్ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన

**- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**





**దేవరకద్ర (కౌకుంట్ల) మేజర్ న్యూస్:** దేవరకద్ర మండలం డోకూరు గ్రామంలో గ్రామ యువకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రేమ్ కుమార్, సంపత్ కుమార్, గార్ల స్మారక క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్ ప్రారంభించిన దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు, శారీరక , దారుఢ్యాని, పెంచుతాయని తెలిపారు. విద్యార్థులు యువకులు, విద్యతోపాటు క్రీడల పై దృష్టి సాధించాలని కోరారు. గెలుపు ఓటములను క్రీడాస్ఫూర్తితో తీసుకోవాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వీర భద్రేశ్వర ఆలయంలో ముదిరాజ్ మండల కార్యవర్గ సమావేశం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** క్యాతన్ పల్లి శ్రీ భద్రేశ్వర ఆలయంలో మండల ముదిరాజ్ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి సమావేశం లో సంఘం అద్యక్షులు మోగులప్ప నిలి వెంకట్రాములు మాట్లాడుతూ ముదిరాజు లను బిసి డి గ్రూప్ నుండీ ఏ గ్రూప్ కు మార్చాలని, మత్యసంఘాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందించాలని సూచించడం జరగింది. అదేవిధంగా ప్రతి గ్రామంలో మత్య సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని మనమే సొంతంగా మార్కెటింగ్ చేసుకునే విధానం ను చేసుకోవాలని సూచించడం జరిగింది. మత్స్య సంఘు కార్మికులకు వల విసరడం, వల అల్లిక చేపలు పట్టే నైపుణ్య శిక్షణ అందించాలని జిల్లా మత్స్య శాఖ అధికారులకు తెలిజేసే అధికార తీర్మానాన్ని చేసిన కాఫీ



అధికారులకు ఇవ్వడం జరిగింది. అధిక అదేవిధంగా మండలం లోని ప్రతి గ్రామంలో లో పదవ తరగతి లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించాలని కమిటీ సభ్యులు నిర్ణయించడం జరగింది. కార్యక్రమం లో అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

## ఎల్లారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో ప్రజలు స్వేచ్ఛగా జీవించండి

**క్రికెట్ టోర్నమెంటును, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**





**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో మండలంలో ఉన్న ఎల్లారెడ్డి పల్లి గ్రామపంచాయతీ లోని ప్రజలు ఎవరికి భయపడకుండా ధైర్యంగా ఉండి స్వేచ్ఛగా జీవించాలని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలో ఉన్న సూరారం లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి, ఎల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో కాంగ్రెస్ నాయకులు అనిమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాయకులు ప్రజలను ఇబ్బందులు కలిగించడానికి ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా ప్రజా పాలనలో నాయకులు చెప్పినట్లు అధికారులు వింటే వారిపై చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం అని తెలిపారు. అదేవిధంగా క్రీడలు మానసిక ఉల్లాసాన్ని యువతకు కలిగిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవి, ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సంగనోని పల్లి యాదయ్య, నాగరాజు, రామస్వామి, గౌస్, విట్టల్ నాయక్ ,తౌరియా నాయక్ , శ్రీకృష్ణ, టైలర్ బాలు, మనోజ్ కుమార్, విక్రమ్ గౌడ్, భాస్కర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల మిత్రులను పశు సంవర్ధక శాఖలో విలీనం చేయాలి

**ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన గోపాలమిత్రులు**

**కోయిలకొండ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గోపాల మిత్రులు గత 24 సంవత్సరాలుగా మూగజీవాలకు వైద్య సేవలందిస్తూ కృత్రిమ గర్భాధారణ చేస్తూ పాడి పశు సంపదను పెంపొందిస్తున్న గోపాల మిత్రులను పశు సంవర్ధక శాఖలో విలీనం చేయాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణిక రెడ్డి నీ కోయిలకొండ మండల గోపాల మిత్రులు ఆదివారం కలసి వినతి పత్రం సమర్పించారు. గత ఎనిమిది నెలలుగా వేతనాలు సైతం రావడంలేదని గోపాల మిత్రులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గోపాల మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని మండల గోపాల మిత్రులు విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందుకున్న ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సానుకూలంగా స్పందించి



సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, పేట సోషల్ మీడియా కన్వీనర్ ఎం రామస్వామి, గోపాల మిత్రులు స్వామి బి వెంకట్ నారాయణ, రామకృష్ణ, వెంకోజి, రాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రావు మరణం అత్యంత బాధాకరం

## - మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** విశ్రాంత ఎమ్మార్వో ప్రభాకర్ రావు మరణం అత్యంత బాధాకరమని రాష్ట్ర మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వారి మరణం ఆ కుటుంబానికి .. సమాజానికి తీరని లోటని అన్నారు. జిల్లాతో పాటు వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహించిన ప్రభాకర్ రావు ప్రజలకి చక్కటి సేవలు అందించారని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం తో పాటు సేవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారని పేర్కొన్నారు. పద్మశాలి సంఘంలోను క్రియాశీలకంగా పని చేసారని చెప్పారు. కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన విజన్ గ్రూప్ చైర్మన్ నాగం తిరుపతిరెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** మూడు రోజుల క్రితం నాగపూర్ గ్రామంలో గుజ్జుల సుధాకర్ రెడ్డి మరణించారు ఈ విషయం తెలుసుకున్న నాగపూర్ గ్రామానికి చెందిన విజన్ గ్రూప్ అధినేత నాగం తిరుపతిరెడ్డి మృతుని ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు, అలాగే వారికి సరైన నివాస వసతి లేదని తెలిసి వారు ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం చేస్తానని చెప్పారు. ఆపద సమయంలో గ్రామనికి చెందిన ఏ పార్టీ వారైనా, ఎటువంటి వారికైనా సాయం చేయడానికి తను సిద్ధంగా ఉన్నానని, గ్రామంలో ఉన్న వారందరూ తన కుటుంబ సభ్యులే అని తిరుపతిరెడ్డి తెలిపారు. ఆయన వెంట ఉమ్మడి మండల సింగల్ విండో చైర్మన్ లోడ రఘు యాదవ్, చంద్రయ్య, బ్రహ్మచారి ఉన్నారు.

# అంగన్వాడీలపై ఏస్మా ప్రయోగాన్ని ఖండించండి

## - సిఐటియు

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తమ హక్కుల కోసం గత 27 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లపై ఎస్మా చట్టం ప్రయోగించడాన్ని కార్మిక ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు, అభ్యుదయవాదులు ఖండించాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. కురుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. కనీస వేతనాలు ఇవ్వాలని ఈ ఎస్ ఐ,పిఎఫ్,గ్రాటివిటీ అమలు చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమిస్తున్న అంగన్వాడీలపై ఏపీ ప్రభుత్వం నిర్బంధం ప్రయోగించి, లాటి చార్జ్ చేయడాన్ని సిఐటియు జిల్లా కమిటీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటనలో తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు అనేక వాగ్దానాలు చేశారని, తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని చెప్పి మోసగించారని ప్రకటనలో పేర్కొన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న అంగన్ వాడిలపై లాటిచార్జిలు, కేసులు బనాయించడం యస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గ మైన చర్య అని తెలిపారు. కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల హక్కుల కోసం పోరాడే శక్తులకు అండగా నిలబడాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీల పోరాటం విజయవంతం కావాలని సిఐటియు తరఫున వారికి సంఘీభావం తెలుపుతున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాజంలోయువత స్వయం శక్తితో ఎదగాలి

## - టీ పాయింట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పర్నిక రెడ్డి



**కోయిలకొండమేజర్ న్యూస్ :** సమాజంలో ఉన్న యువత స్వయం శక్తితో ఎదగాలని నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కోయిలకొండలోని శ్రీ వీరభద్ర దేవాలయం కమాన్ దగ్గర గ్రామానికి చెందిన ఆరే వెంకట్ రాములు టి హెూటల్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ఎంచుకున్న రంగంలో ముందుకు సాగాలన్నారు. అనంతరం హెూటల్ నిర్వాహకులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి రవీందర్, గ్రామ సర్పంచ్ బి కృష్ణ, ఎంపీటీసీ రోజా జగన్ గౌడ్, ఉప సర్పంచ్ కాజా నవాజ్, పేట సోషల్ మీడియా కన్వీనర్ రామస్వామి, నాయకులు బండి నాగరాజు ,గౌస్, టైలర్ బాల్ గౌడ్ , వై రాజు గౌడ్ ,విక్రమ్ గౌడ్, దస్తూ, మనోజ్ కుమార్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**మహబూబ్నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** నవాబుపేట మండలం కల్మన్ కల్వ గ్రామానికి చెందిన వలిక కృష్ణయ్య మూడు నెలల క్రితం హఠాన్మరణం చెందారు. మరికల్ 1993-94 పదవ తరగతి బాల్య బాల్యమిత్రులు ఆదివారం కీర్తిశేషులు వలిక కృష్ణయ్య కుటుంబానికి రూ :52000 ఆర్థిక సహాయం అందజేశారు. కృష్ణయ్యకు భార్య పద్మావతి, కూతుళ్లు మోక్షిత, నిక్షిత ఉన్నారు. కృష్ణయ్య కుటుంబం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం రావులపల్లి కలాన్ గ్రామంలో మిత్రులు అందజేశారు. ఆర్థిక సహాయం అందజేసిన వారికి కీ శే వలిక కృష్ణయ్య కుటుంబం ధన్యవాదాలు తెలియజేశారు. అగ్రహారం ఆంజనేయులు, జైన రాఘవేందర్ రెడ్డి, ఓం ప్రకాష్, కల్మాన్ ఖల్వ చంద్రశేఖర్, చింతల్ గారి శ్రీనివాసులు, కృష్ణయ్య గౌడ్, రవీందర్ రెడ్డి, సి వెంకటయ్య, అంబిక, కల్మన్కల్వ చిన్న శ్రీనివాస్, ఎండి గౌస్, వడ్ల నరహ,రి ఎస్ రాజేందర్రెడ్డి, ఎండి యూసుఫ్, ఆఫీస్ ఖాన్, సంగారెడ్డి సత్తి, కొండ రాము, సులేగామ శ్రీనివాస్, వడ్ల రమేష్, మాధవి, డి. రాజు ఆర్థిక సహాయం అందజేశారు.

# నాగపూర్ గ్రామం లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం





**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామంలో ఆదివారం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపిటిసి నాగం కరుణాకర్ రెడ్డి, క్రీడ నిర్వాహకుడు నాగం కృష్ణారెడ్డి కలిసి రిబ్బన్ కత్తిరించి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ 2005 సంవత్సరంలో గ్రామ యువకుడు భాస్కరాచారి స్మారకార్థం ప్రారంభమైన ఈ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం విజయవంతంగా కొనసాగుతూ 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్నవి, ఈ పోటీలు గ్రామానికి ఎంతో పేరు తెచ్చిందని చెప్పారు, గత మూడు సంవత్సరాలుగా నాగం నిరంజన్ రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్నా ఆయన ముగ్గురు కుమారులు నాగం శ్రీనివాస్ రెడ్డి, నాగం రాజారెడ్డి, నాగం కృష్ణారెడ్డి , మాట్లాడుతూ నాగపూర్ గ్రామంలో ప్రతి సంక్రాంతి పండుగకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని తమ తండ్రి స్మారకార్థం గత మూడు సంవత్సరాలుగా తమ వంతు బహుమతి ప్రధానం చేస్తున్నామని ఈ అవకాశం కల్పించిన గ్రామస్తులకు, క్రీడాకారులకు, ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సంవత్సరం 28 క్రికెట్ జట్లు పోటీలో పాల్గొంటున్నాయని వాటి మధ్య న్యాయబద్ధంగా పోటీలు నిర్వహించి చివరిగా గెలిచిన విజేతకు 30116/- రూపాయలు అందజేయడం జరుగుతుందని కృష్ణారెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా పోటీ నిర్వాహకులు మాట్లాడుతూ ద్వితీయ బహుమతి 15116/- రూపాయలు ఎండి మహమ్మద్ ఇస్తారని చెప్పారు, క్రీడా సౌకర్యాల కల్పనలో లోడే శ్రీశైలం క్రికెట్ మ్యాట్ ఇప్పించాలని ఇతరుల వారి కోసం విజన్ గ్రూప్ చైర్మన్ నాగం తిరుపతిరెడ్డి 10000 రూపాయలు అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగం ప్రతాపరెడ్డి, నాగం తిరుపతిరెడ్డి, లోడే రఘు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఎం మధుకర్ రెడ్డి, ఎం మనోహర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, గణేష్ రెడ్డి, రాజేష్ రెడ్డి, రామ్ రెడ్డి, రామాచారి, మల్లేష్,పాల్గొన్నారు.

# గాయపడ్డా కార్పెంటర్ రమేష్‌ను పరామర్శించి న కాంగ్రెస్ నాయకులు..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణం 6వ వార్డుకు చెందిన కార్పేంటర్ వడ్ల రమేష్ ను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,వీడియా సెల్ అధ్యక్షులు చంద్రమౌళి పరామర్శించారు. వడ్ల రమేష్ రెండు రోజుల కిందట కార్పేంటర్ పని చేస్తుండగా ప్రమాదవశాతు చేతి బొటనవేలు తెగింది.దీంతో రమేష్ కు తీవ్ర రక్త స్రవనం అయింది. ఈ విషయం బాదితుని తమ్ముడు వడ్ల శివచారి కాంగ్రెస్ పార్టీ కి చెందిన చంద్రమౌళికి చెప్పారు. ఆయన వెంటనే స్పందించి రమేష్ ను ప్రభుత్వ ఆస్పత్రి కి తీసుక వెళ్లి ఎమ్మెల్యే మేఘారెడ్డి కి చెప్పారు. వెంటనే ఎమ్మెల్యే ఆస్పత్రి డాక్టర్లకు ఫోన్ చేసి వడ్ల రమేష్ కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గాయపడ్డా రమేష్ కు వైద్యులు సకాలంలో వైద్య సేవలు అందించారు. ప్రస్తుతం గాయపడ్డా రమేష్ ఆస్పత్రి లో కోలుకుంటున్నారు. అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కి,ఆస్పత్రి డాక్టర్లకు వడ్ల రమేష్ తరుపున చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులంతా చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకోవాలి

## రంగాపూర్ హిపాప్పోక్యాంపస్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వీర్లపల్ల, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి








నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 07): విద్యార్థులంతా చిన్నతనం నుండే ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని, లక్ష్యసాధనకు పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడలు, సామాజిక స్పృహలపై మక్కువ, అవగాహన పెంచుకోవాలని వారు కోరారు. నందిగామ మండలం రంగాపూర్ హిప్పో క్యాంపస్ హై స్కూల్‌లో ఆదివారం పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, స్థానికులతో కలిసి కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వళన గావించి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు మాట్లాడుతూ శాస్త్ర, సాంకేతికత పెరుగుతున్న నేటి తరుణంలో విద్యార్థులంతా విద్యపట్ల అజాగ్రత్త వహించకుండ ఏకాగ్రత , పట్టుదలతో విద్యాభ్యాసం గావించి ఉన్నత స్థానాలకు చేరుకొని జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. అనంతరం విద్య, క్రీడల్లో ప్రతిభకనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు వారు ప్రోత్సహక బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మంజుల తులసిరాం నాయక్, ఎంపిటిసిలు కుమారస్వామిగౌడ్, కొమ్ము కృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు రమేష్ , పాండురంగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత గోవర్ధన్ గౌడ్, నాయకులు రవీందర్ గౌడ్, దేవేందర్, తేజ, నర్సింహులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను వినియోగించుకోవాలి :ఎంపిపి. మంద జ్యోతి పాండు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



కందుకూరు,మేజర్ న్యూస్( జనవరి 07) నిస్వార్థంగా , స్వచ్ఛందంగా సేవలు అందించే లయన్స్ క్లబ్ కార్యక్రమాలను ప్రజలు వినియోగించుకోవాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మంద జ్యోతి పాండు కోరారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమంగల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కందుకూరు మండల కేంద్రంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారభించి మాట్లాడుతూ ప్రతి ఆదివారం వారాంతపు అంగడి కాబట్టి వివిధ దూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు ఈ కార్యక్రమం చక్కగా ఉపయోగపడిందని చెప్పారు. అంతకుముందు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణా వ్యాప్తంగా మీల్స్ ఆన్ వీల్స్ అని ఈ ఉచిత అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని లయన్స్ మల్టిపుల్ జిల్లా నిర్వహిస్తున్నదని, ఈరోజు ఎల్ సి ఐ ఎఫ్ ఏరియా లీడర్ సందడి నరేందర్ రెడ్డి కూతురు అంకితా రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వారి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. మండల పరిధిలోని వ్యక్తులు ఎవరైనా వారి జన్మదినం , వివాహ వార్షికోత్సవ సందర్భంలో ఈ కార్యక్రమాన్ని చేసుకోవచ్చుని, లయన్స్ క్లబ్ వాహనాన్ని పంపించగలమని,ఇట్టి అవకాశాన్ని దయామయులైన ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ నిమ్మ అంజి రెడ్డి,చార్టర్ అధ్యక్షుడు డా జి మహేంద్ర కుమార్ రెడ్డి , మాజీ అధ్యక్షుడు తాళ్ల అంజయ్య, సెక్రటరీ కే. వెంకటేశ్వర్లు గుప్త ,ఆమనగల్లు సభ్యులు రాజేందర్ , బిచ్యా నాయక్, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బిటిఆర్ మ్యాక్ ప్రాజెక్టులో అయోధ్యరాముని అక్షింతలు పంపిణీ

మహేశ్వరం,మేజర్‌న్యూస్(జనవరి 07): మండలంలోని తుమ్మలూర్ గ్రామం బిటిఆర్ మ్యాక్ ప్రాజెక్టులో గడప గడపకు అక్షింతలు పంఫిణీ చేశారు. ఆదివారం మ్యాక్ ప్రాజెక్టులో నివాసం ఉన్న ప్రముఖ గాయని ఎస్‌పి జానకీని కలసి అయోధ్య శ్రీరాముడి అక్షింతలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి, ఉపసర్పంచ్ కటికల శ్రీహరి, మ్యాక్ సభ్యులు గోపాల్ రెడ్డి, రవీందర్‌రెడ్డి, చెల్మరెడ్డి, వెంకటరెడ్డి, ఝున్నీ, రామచెంద్రరెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యులకు అన్ని విధాల అండగా ఉంటా..

## మాజీ మంత్రి శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి





బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 07); బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘానికి అన్ని విధాల అండదండగా ఉంటానని మాజీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ హోటల్లో బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం వారు ఏర్పాటుచేసిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.... ఆర్యవైశ్యుల అభ్యున్నతనికి కృషి చేస్తానన్నారు. వాసవిమాత దేవాలయ నిర్మాణం కోసం ఆర్యవైశ్యులకు గతంలో స్థలం కేటాయించి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేశానని తెలిపారు. అదేవిధంగా బిఎంసిల్లో విద్యాలయ ఏర్పాటుకు స్థల కేటాయింపుకు కృషి చేస్తానన్నారు. ఎన్నికలలో అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మూడోసారి మహేశ్వరం ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఎన్. శ్రీనివాస్ గుప్తా అధ్యక్షత తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, ఆర్యవైశ్య నాయకులు ఆప్రాది లక్ష్మీనారాయణ గుప్త, మాజీ ఎంపీపీ లావణ్య, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆర్యవైశ్య సంఘం స్థానిక నాయకులు శ్రీనివాస గుప్తా, రమేష్ గుప్తా వారితో పాటు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామిలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేసి చూపుతుంది

## - టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 07): ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల హామీతో పాటు సంక్షేమ పథకాలకు సంబంధించిన హామిలన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తూచా తప్పక అమలుచేసి చూపుతుందని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి సభ్యులు , ఆమనగల్లు సింగిల్‌విండో మాజీ చైర్మన్ ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక రాష్ట్రమిచ్చిన సోనియా గాంధీ రుణాన్ని కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టి ప్రజలు తీర్చుకున్నారని, రాబోయే లోకసభ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన నిలిచి కేంద్రంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారమిచ్చేలా తోడ్పాటునందించాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్నివర్గాల అభ్యున్నతికి కృషిచేస్తున్నదని, రాష్ట్రంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలు, ప్రజలకు ఇచ్చే విలువను, గౌరవాన్ని చూస్తేనే తెలంగాణలో నియంత పాలన అంతరించిపోయి ప్రజాపాలన ఆరంభమైనట్లు స్పష్టమవుతున్నట్లు శ్రీనివాస్‌గౌడ్ వివరించారు.

# గ్రామాల ప్రగతితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం





ఈ సందర్భంగా సర్పంచ్, సంబంధితశాఖల అధికారులు, నాయకులతో కలిసి ప్రథమిక పాఠశాల , ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను ఎమ్మెల్యే వీర్లపల్లి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలు పకడ్బందీగా రూపొందించి అమలుచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ఎలాంటి వివక్ష లేకుండా అర్హులందరికి అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వున్నట్లు వీర్లపల్లి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శరత్‌చంద్రబాబు, ఉప సర్పంచ్ ఎమ్మే బాలరాజు, కో ఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్, దేవేందర్ ముదిరాజ్ వివిధ గ్రామాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 7 : అమనగల్లు మున్సిపాలిటీ కి చెందిన కండే సుమన్ చంద్రిక కుమార్తె కీర్తికా మొదటి పుట్టినరోజు వేడుకలు విటాయిపల్లి గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ వేడుకకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు .జగన్, శివలింగం, కే.ఎన్.ఆర్ యూవసేన అధ్యక్షుడు బాబా, జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్, భాస్కర్, కృాఎష్ణ, సురేష్, సత్యం, శ్రీనివాస్, నాజర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసంచేసినవారిని కఠినంగా శిక్షించాలి

- తాగుబోతుల చేతిలో అవురుపల్లిలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం
- మండల వ్యాప్తంగా వెల్లువెత్తిన నిరసనలు, అవురుపల్లి, ఇర్విన్, సుద్ధపల్లిలో రాస్తారోకోలు
- ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాస్‌రావు
- దుండగులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు గౌడసంఘం అధ్యక్షులు, నాయకుల ఫిర్యాదు








మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 07): దళిత బహుజనుల సామ్రాజ్య స్థాపన కొరకు పోరుసల్పిన దళిత,బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై ప్రభుత్వం కఠినచర్యలు చేపట్టాలని మాడ్గుల మండల గౌడసంక్షేమ సంఘం అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్, వివిధ గ్రామాల గౌడసంఘం నాయకులు డిమాండ్ చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ ప్రభుత్వం చర్యలు చేపట్టి మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలని వారు కోరారు. మాడ్గుల మండలం ఆవురుపల్లి గ్రామంలో శనివారం రాత్రి కొంతమంది దుండగులు తాగిన మైకంలో బీరు సీసాలు,రాళ్లతో గ్రామ ప్రధాన కూడలిలో ఉన్న సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ మేరకు ఆదివారం విగ్రహ ధ్వంసాన్ని గుర్తించిన స్థానిక గౌడ సంఘం నాయకులు పాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసాన్ని నిరసిస్తూ ఆమనగల్లు – మాడ్గుల ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా పాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసం విషయం తెలుసుకున్న మాడ్గుల మండలంలోని ఇర్విన్, సుద్ధపల్లితో పాటు వివిధ గ్రామాలలో బహుజన సంఘాల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి గౌడసంఘం నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అవుర్‌పల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో గౌడసంక్షేమ సంఘం మండల అధ్యక్షులు గౌని నర్సింహ్మాగౌడ్ మాట్లాడుతూ గ్రామాలలో రాత్రి వేళల్లో మధ్యం మత్తులో దుండగులు మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్నారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే గ్రామాల్లో మహనీయుల విగ్రహాలు భవిష్యత్ తరాలకు కనిపించకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరారు.సర్ధార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అవురుపల్లి, ఇర్విన్, సుద్ధపల్లిలో జరిగిన నిరసన కార్యక్రమంలో గౌడ సంఘం, బహుజన సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అవురుపల్లిని సందర్శించిన ఇబ్రహీంపట్నం ఏసిపి

మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలుసుకున్న ఇబ్రహీంపట్నం ఏసిపి శ్రీనివాసరావు మాడ్గుల సి.ఐ రాజశేఖర్‌గౌడ్‌తో కలిసి అవురుపల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విగ్రహ ధ్వంసం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ దుండగులను గుర్తించి కఠినచర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన గౌడ సంఘం నాయకులతో పేర్కొన్నారు. కాగా విగ్రహ ధ్వంసానికి పాల్పడ్డ కొందరు యువకులను మాడ్గుల పోలీస్‌స్టేషన్‌కు తరలించగా గ్రామస్థులతో పాటు గౌడ సంఘం నాయకులు ఆదివారం రాత్రి పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నట్లు తెలిసింది.

# మిత్రురాలి కుటుంబానికి ఆర్ధిక సహాయం అందించిన తోటి విద్యార్థులు



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 07)ఊహించని రీతిలో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితురాలి కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకు వచ్చి పరమేశ్వరి కుటుంబానికి సరైన సమయంలో సహాయం అందించిన తోటి విద్యార్థి మిత్రులు. ఆదివారంయాచారం మండల పరిధిలో నందివనపర్తి గ్రామానికి చెందిన తెలుగమల్ల పరమేశ్వరి తండ్రి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. ఈ విషయాన్ని పదవ తరగతి వరకు తమతో కలిసి చదువుకున్న స్నేహితురాలి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృా ఎత్యువాత పడటంతో ఆ కుటుంబానికి తన క్లాస్మేట్స్ కలసి 14,500 ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ మా తోటి స్నేహితురాలి తండ్రి మరణించడం వల్ల కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడ్డ విషయాన్ని తెలుసుకుని ఎస్ఎస్ సి 2010 –11 బ్యాచ్ విద్యార్థులు ఆపదలో ఉండే తన స్నేహితురాలిని ఎలాగైనా సహాయ పడాలని ఉద్దేశంతో తల కొంత పోగు వేసుకొని 14 500 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. మిత్రురాలి కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండె రాఘవేందర్, హనుమంతు రామకృాఎష్ణ, రాయికంటి రజిత,జనిగ శ్రీలత, పోలోజు రవికుమార్ ,నర్ర మల్లేష్,సామ మధుకర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన మంత్రి జూపల్లి



**పానగల్, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఏఐజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెల్ల రాళ్ళపల్లి తండా కు చెందిన గౌతమ్ ను ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆసుపత్రికి వెళ్లి గౌతమ్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఏఐజి వైద్యులతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన గౌతం కు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు రాజు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రవితేజ నాయక్ లు ఉన్నారు.

## మల్లేష్ కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** తమతో పాటు చదువుకున్న బాల్య స్నేహితుడు మృతిచెందగా స్నేహితుని కుటుంబానికి మిత్రులంతా 30 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు మండల పరిధిలోని వేముల గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ ఇటీవల మృతి చెందగా మల్లేష్ బాల్యమిత్రులు ఆర్థికంగా ఆదుకోవాలని 30 వేల రూపాయలు మృతుని కుటుంబానికి ఆదివారం అందించారు. 2003-04 వ సంవత్సరంలో మల్లేష్ తో పాటు పదో తరగతి చదివిన బాల్య మిత్రులు ఈ ఆర్థిక సహాయాన్ని అందించారు. మల్లేష్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి మాసం బాబా రాజేష్ పాండు రామాంజనేయులు ప్రకాష్ గౌడ్ బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా అనిల్ కుమార్



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్ :** మక్తల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా మక్తల్ మండల అధ్యక్షునిగా తాళంపల్లి అనిల్ కుమార్ ని ఎన్నుకున్నారు, అనిల్ కుమార్ స్వామి మాట్లాడుతూ నాపై ఉన్న నమ్మకాన్ని నాకు ఇచ్చిన మండల అధ్యక్షుడు బాధ్యతను శిరసా వహిస్తూ, మక్తల్ మండల ఆర్యవైశ్య సంఘ అభివృద్ధి కొరకు పాటుపడతానని తెలిపారు, ఆర్యవైశ్యులు సంఘంతో పాటు, రాజకీయంగా కూడా ఎదుగుతే మన ఐక్యత ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం పెద్దలు మహిళలు, పురుషులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన పేట జిల్లా కాంగ్రెస్ పార్టీ యువనాయకులు



**మద్దూరు మేజర్ న్యూస్ :** నారాయణ పేట జిల్ల ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని నిడ్జింత గ్రామానికి చెందిన విజయ్ కుమార్, మోమినాపూర్ గ్రామానికి చెందిన అడ్వకేట్ జి రవికుమార్, జి పురుషోత్తం ఎన్నో సంవత్సరాలుగా రేవంత్ రెడ్డి గారికి, విధేయులుగా ఉండి కాంగ్రెస్ పార్టీకి పనిచేశారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటిసారిగా నేడు జూబ్లీహిల్స్ హిల్స్ వారి నివాసం లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, అదేవిధంగా నిడ్జింత గ్రామ అభివృద్ధి పనులతో పాటు, మద్దూర్ లో ఆగిన రోడ్డు విస్తరణను త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు అని వారు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో పల్లె గడ్డ వెంకట్ , రఘుపతి రెడ్డి, బాను, వీరేష్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి అయోధ్య పవిత్ర అక్షింతల వితరణ



**బిజినపల్లి మేజర్ న్యూస్:** ఇంటింటికి రామనామ స్మరణం తో మంగళహారతులతో పవిత్రమైన అయోధ్య రామయ్య అక్షింతలను మండల పరిధిలోని ఖానాపూర్ వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేశారు ఈనెల 22న సమస్త హైందవ జాతి చిరకాల వాంఛ వీరబోతున్న శుభ తరుణంలో అయోధ్య రామయ్య అక్షింతలను ప్రతి గడపగడపకు అందజేశారు ఈనెల 22వ తేదీన ప్రతి ఇంటిని శుభ్రపరచుకొని అయోధ్య రామయ్య అక్షింతలను పూజ నిర్వహించుకోవాలని కోరారు ఏనాడో చేసిన పుణ్యఫలము అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేసే భాగ్యం దక్కిందని అక్షింతలు పంపిణీ చేసే నిర్వాహకులు అన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఆలయ అర్చకులు సురేష్ మట్ట వెంకట్ రాములు గౌడ్ రామన్ గౌడు లక్ష్మణ్ వెంకటయ్య అంజి రమేష్ నవీన్ మల్లికార్జున్ వినోద్ శివ అరవిందు తదితరులున్నారు.

# ఎమ్మెల్యే ఎదుగుదలను చూసి ఓర్వలేక ఆరోపణలు

## -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరెటి రాంచంద్రయ్య



**నవాబుపేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఆయన సోదరుడు దుష్యంత్ రెడ్డి లకు లభిస్తున్న ప్రజాధరణను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నీరెటి రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని దేపల్లి గ్రామ గ్రామ ఉపసర్పంచ్ యశోద భర్త దామోదర్ ఆత్మహత్యాయత్నం చేసుకోవడాన్ని బిఆర్ఎస్ నాయకులు రాజకీయ దురుద్దేశ్యంతో వైరల్ చేశారని అన్నారు. ఆయన ఆత్మహత్యాయత్నం చేసుకోవడం వ్యక్తిగతమని, దానిని రాజకీయ కోణంలో చూపి ప్రజాదరణను చురగొనాలని చూడడం బిఆర్ఎస్ పార్టీ నాయకుల మూర?త్వమని అన్నారు. భార్యాభర్తల గొడవ వల్ల దామోదర్ ఆత్మహత్యాయత్నం చేసుకుంటే దానికి ఆ గ్రామంలో నిర్వహించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ బిల్లుల మంజూరికి ముడి పెట్టడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. దామోదర్ సక్రమంగా పనుల్ని నిర్వహించకపోవడం వల్లే అప్పట్లో ఆయన చేసిన పనుల నిర్వహణకు సంబంధించి బిల్లుల మంజూరును ఆపారని, పనులు పూర్తయిన తర్వాత ఆ బిల్లులను ఆపమని ఎవరు చెప్పలేదని అయినా కూడా ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని చెబుతున్న దామోదర్ తో అసత్యాలు మాట్లాడించి ఆ పార్టీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని రామచంద్రయ్య విమర్శించారు. గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉండి చేసిన అవినీతి,అక్రమాలు అనేకమని వాటిని కప్పిపుచ్చుకోవడానికే వారు తమ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిపై, ఆయన సోదరుడు దుష్యంత్ రెడ్డిలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఆ పార్టీ నాయకుల ఆగడాలను భరించలేకనే ప్రజలు ఓటుతో వారికి తగిన బుద్ధి చెప్పారని అయినా కూడా వారు తమ వైఖరిని మార్చుకోవడం లేదని ఆయన విమర్శించారు. సూర్యుడిపై బురద జల్లితే తమపైనే పడుతుందని గ్రహించని బిఆర్ఎస్ నాయకులు తమ హయాంలో చేసిన తప్పులు తమ మెడకే చుట్టుకుంటాయనే విషయాన్ని మరిచి ప్రవర్తిస్తున్నారని వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని వారి అవినీతి చిట్టాను ప్రజల ముందు బయట పెడతామని అంతేకాక ఆ అవినీతి అక్రమాలకు పాల్పడిన వారికి తగిన శిక్షలు పడేలా తమ ఎమ్మెల్యే ద్వారా ప్రయత్నిస్తామని, మండలంలో అవినీతిని అంతం చేస్తామని, బిఆర్ఎస్ నాయకులను ఊరికే వదిలిపెట్టబోమని రాంచంద్రయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హజహర్ అలీ వెంకటేష్ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

## - పాల్గొన్న జికే షోటోకాన్ ఫౌండర్ జి. కృష్ణయ్య



**మహబూబ్నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల ఆవరణలో ఆదివారం జీకే షోటోకాన్ కరాటేడూ ఇండియా సీనియర్ మాస్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఫౌండర్ జి.కృష్ణయ్య బెల్టు గ్రేడింగ్ పరీక్షలకు చీఫ్ ఎగ్జామినర్ గా వ్యవహరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఫౌండర్ జి.కృష్ణయ్య మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపొందుతుందన్నారు. జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో విద్యార్థులకు కరాటే మార్షల్ ఆర్ట్ లో శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. జీకే షోటోకాన్ విద్యార్థులు జాతీయస్థాయిల్లో పతకాలు సాధిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ మాస్టర్ శివకుమార్ మాట్లాడుతూ మంచి ఫిట్నెస్ కోసం, ఆరోగ్యం కోసం ప్రాక్టీస్ చేయాలని కోరారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించే విద్యార్థులు చదువులో కూడా ముందుంటారని తెలిపారు. బెల్టు గ్రేడింగ్ పరీక్షలో 22 మంది విద్యార్థులు ఎల్లో, 16 మంది ఆరెంజ్, 14 మంది బ్లూబెల్టు. 12 మంది మెరూన్, 15 మంది బ్రౌన్ బెల్టులు సాధించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీపీ రఘుపతి, డాక్టర్ ఖాజామైనదీన్, బాలకృష్ణ, రామాంజనేయులు, ఇన్ స్ట్రక్టర్ శ్రీధర్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు అఖిలేశ్వర్ రెడ్డి, పవన్, మహిమాన్విత, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని త్యాగం చేసిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే




**పాలమూరు మెజర్ న్యూస్ :** మహిళల కు విద్య , మహిళల హక్కులకు అణగారిన వర్గాల బతుకుల్లో వెలుగు నింపడం కోసం తమ జీవితాన్ని త్యాగం చేసిన మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.వెంకటేష్ కే.రవికుమార్ తెలిపారు. సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి మహిళా ఉపాధ్యాయుల తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికి విద్య,అంతరాలు లేని సమాజ నిర్మాణ స్థాపనే సావిత్రిబాయి పూలే కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు.అందరికీ చదుకునే హక్కుఉందని ప్రభుత్వ విధానాల వల్ల పేద వర్గాలకు విద్య దూరం కాకూడదన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, విద్య కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.నాణ్యమైన విద్యను అందించకుండా సమాజంలో అంతరాలు తెచ్చే కరీకులాన్ని వ్యతిరేకించాలన్నారు. టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు డబ్లూ హేమలత,రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన, శ్రీనివాసులు,జిల్లా కార్యదర్శులు కె. శివరాజ్,అజయ్, జిల్లా కమిటీ సభ్యులు జయంతి, జావెద్, నాగవేణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.